## తాత్కాలిక ప్రాతిపదికన ఉద్యోగాలు

కర్నూలు జిల్లాలోని, చిప్పగిరి, మద్దికెర మరియు హొలగుంద మండలాల్లో అస్పిరేషన్ బ్లాక్ ఫెలో (నీతి అయోగ్ సంబందిత)గా పని చేసేందుకు తాత్కాలిక ప్రాతిపదికన మూడు మండలాలకు గాను మూడు ఉద్యోగాల భర్తీకి ఈ నెల 16వ తేది వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ శ్రీమతి జి.సృజన, ఐ.ఏ.యస్. గారు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పోస్టు గ్రాడ్యుయేషన్ విద్యర్హతతో డేటా అనాలసిస్, ప్రజెంటేషన్ స్కిల్, సోషల్ మీడియా తదితరాలపై పరిజ్ఞానం కలిగి ఉండాలని పేర్కొన్నారు. స్టైఫండ్ కింద నెలకు రూ.55,000/- లు చెల్లిస్తారని వెల్లడించారు. దరఖాస్తులను వ్యక్తిగతంగా సంయుక్త సంచాలకులు & ముఖ్య ప్రణాళిక అధికారి, కర్నూలు వారి కార్యాలయం, కర్నూలు జిల్లా కలెక్టరేట్ కాంపౌండ్, కర్నూలు చిరునామాలో అందచేయాలని సూచించారు. ఇతర వివరాలకు వెబ్ సైట్ kurnool.ap.gov.inలో సంప్రదించాలన్నారు.

Digitally Signed by Srijana
Gummalla
Date: 10-10-2023 13:15:27
Reason: Approved